# ఓ ప్రేమకథ

''సుజా!– నా డ్రీమ్‌గర్ల్!

5 గంటలకే వస్తానందే?...

ఈ రోజు నా బర్త్‌డే ఓ మాంఛి గిఫ్ట్ ఇస్తానంది.

ఏమై ఉంటుందబ్బా–

ఆ తర్వాత అలా 'సుజా' ఆలోచనల్లో మునిగిపోయా

'సుజా' 'నేనూ' ప్రేమించుకున్నాం.

రేపో మాపో ఇంట్లో చెప్పి పెళ్లి చేస్కోవాలనుకుంటున్నాం.

'సుజా' గురించి ఏమని చెప్పనూ

ఎంతోమంది అమ్మాయిల్ని 'సరదాగా' ప్రేమించేసి ఆపై ఎంతో సింపుల్ గా వాళ్లకో 'గుడ్ బై' చెప్పేస్నను.

ఆశ్చర్యంగా... చాలా ఆశ్చర్యంగా.

'సుజా' ప్రేమలో లోతుగా మునిగిపోయా.

'ఐ లవ్ హర్ డీప్‌లీ'', ''షి ఈజ్ మై లైఫ్''

''ఐ విల్ మ్యారీ హర్!'' ఎస్! ఆమె లేందే బ్రతకలేను...

బ్రతికినా చాలా దుర్భరంగా...

నా 'సుజా' పరిచయమైన తర్వాత ఇంకో అమ్మాయిని కన్నెత్తి చూళ్లేదు. చూడను కూడా. ఎస్ ఐ హావ్ ఛేంజ్డ్. అబ్బ ఇంకా రాలేదేవిటీ?...

ఆలోచిస్తుండగానే.

సుజా తమ్ముడు గోపీ 'అక్కా మీకిదిమ్మంది' అంటూ చేతిలో ఓ ఉత్తరం పెట్టి, రెండో నిమిషంలో మాయమైపోయాడు. తేరుకుని చూస్కుంటే చేతిలో 'ఉత్తరం'.

ముందుగా

'సుజా'పై కోపం

తర్వాత బోల్డంత 'నిరాశ'

నెమ్మదిగా, నిరాశగా ఉత్తరం విప్పాను.

హల్లో,

పాపం చాలా సేపట్నుంచి వెయిట్ చేస్తున్నావనుకుంటాను. నీకిస్తానన్న గిఫ్ట్ ఏమిటా అన్పిస్తోందా? తొందరెందుకు. లెటర్ పూర్తిగా చదువు మరీ! నేను రానందుకు నీకు చాలా 'బాధగానూ', 'కోపంగానూ', 'నిరాశ'గానూ ఉందికదూ!

ఎస్ ఉంటుంది. బికాజ్ యు లవ్ మి!

ఓసారి జ్ఞాపకం చేస్కో...

'నీ కోసం ఇప్పుడు 'నీ'లానే ఎంతమంది ఎదుర్చూశారో...

ఒకరోజు కోసం కాదు...

ఎన్నో రోజులూ, నెలలూ...

నీ మాయమాటలు నమ్మి 'నిజమనుకొని' నీ వెనకాలే గుడ్డిగా వచ్చి, ఎంతమంది నాశనమయ్యారో నాకు తెలుసు!

'ఉమ' ఉమ గుర్తుందా?

'వన్ ఆఫ్ యువర్ విక్టిమ్స్'.

ఆ అమ్మాయి నీ 'సరదా ప్రేమ'ని తట్టుకోలేక....

అవమానం.. బాధా భరించలేకా...

'సూసైడ్ చేసుకుంది' వాళ్లూర్లో.

డబ్బు మదంతో తెగతిరుగుతున్న నీకు ఈ విషయం తెలీకపోవచ్చు.

సురేష్ యూ కిల్డ్ హర్!

ఎస్! నువ్వే ఆమెని చంపావ్...

ఈ విషయం తెలిసి... నువ్విప్పుడు రియాక్ట్ అవుతున్నావా? ఆ అమ్మాయితో నాకు ప్రత్యక్షంగా సంబంధం లేదు. బట్... సాటి స్త్రీగా... సాటిమనిషిగా... చాలా... చాలా ఫీలయ్యా!

కారణమైన నీ గురించి... అంతా... అంతా తెల్సుకొన్నా! ఎలా తెల్సుకున్నా అన్నది అప్రస్తుతం. సరిగ్గా అప్పట్నుంచే... అప్పట్నుంచే నిన్ను గమనించడం మొదలుపెట్టా. 'నా' మీద 'నీ' స్పెషల్ ఇంట్రస్ట్.

ప్రత్యేకమైన అభిమానము... అంతా తెలుస్తూనే ఉంది...

యూనో 'ప్రభాకర్' ఎస్! నీ 'బెస్ట్ ఫ్రెండ్'! అతనికీ మీకూ మధ్య ఉన్న బంధుత్వం ఈ మధ్యే బయటపడింది. థాంక్స్ టు హిమ్! నువ్వు 'నిజంగానే', 'అచ్చంగానే', 'మనస్ఫూర్తిగా' నన్నిష్టపడుతున్నావని తెలిసింది.

'ఐనో' అతని దగ్గర నువ్వేదీ దాచవనీ! ఇన్నాళ్లకైనా నిజంగా ప్రేమించగలుగుతున్నావని తెల్సి...

నీ ప్రేమలోని సిన్సియారిటీని గుర్తించి.

ఐ ఫెల్ట్ హ్యాపీ ... చాలా సంతోషంగా అన్పించింది!

నీ 'ప్రేమ' నాదేనని ఆ సంతోషమనుకున్నావా?

ఛ! చాలా పొరపాటు!

నీ మీద దెబ్బతీయడానికి నిన్ను నీ పంథాలోనే సాధించడానికి, ఇప్పుడు నాకో ఆయుధం దొరికింది. రెండ్రోజులు ఆలోచించినా... మూడో రోజునుండీ...

'నాటకీయంగా' ఎస్! చాలా డ్రెమటిక్‌గా నీతో ప్రేమలో పడ్డాను. నీకింక ఆ గతి 'రేపే'...

చివరికి

'ఐ లివ్ ఫర్ యూ ఐ డైఫర్ యూ... అనే స్టేజ్ కి తీసుకొచ్చాను. ఇక నటించాల్సిన అవసరం లేదు. నీ వల్ల ఎంత మంది బాధపడ్డారో ఎప్పుడైనా ఆలోచించావా? ఆ బాధ... ఫీలింగ్.

'మోసపోయామన్న' బాధ ఎంతచేదుగా ఉంటుందో నీకు రుచిచూపించాలన్పించింది.

'ఉమ' పోయినప్పుడు నాకేమన్పించిందో తెల్సా.

ఏం కేవలం 'సురేష్'లేనా మోసంచేసి బాధపెట్టగల్గింది... 'సుజాత'లూ 'ఉమ'లు ఆ పని చేయలేరా?... అని. (అఫ్‌కోర్స్ మీలా సరదాకి కాదు)... అప్పుడే... అప్పుడే అనుకున్నా ని



మాత్రం అవకాశం వచ్చినా పోగొట్టుకోకూడదనీ...

ఇంత చదివాక నీకర్థమయ్యే ఉండాలి. అయినా స్పష్టంగా చెప్తున్నా 'ఐ హేట్ యూ' నీకో 'లెసన్' చెప్పడానికి ఇదంతానూ వండర్‌గా ఉందా? ఓ ఆడపిల్ల! ఇలా అనీ! ''ఆడపిల్ల' అని తీసిపారేసే చాలా నష్టపోయావ్. ఇకముందైనా జాగ్రత్త! టేక్ కేర్!



ఇప్పటికైనా ఆడపిల్ల
కన్నీటి విలువ ప్రేమ విలువ నీకర్థమయితే... సంతోషం!

ఈ నా విజయం ఒక్క సురేష్ మీదే కాకుండా నీలాంటి ఎందరో సురేష్‌లమీదిదిగానే భావిస్తున్నా! మనిషివైతే... నువ్వు చేసిన వాటికి పశ్చాత్తాపపడి... ఇది నీకు తగిన శిక్షే అని తెలుసుకో!

నాకు తెల్సు నీతో తిరిగినందుకు ఈ సంఘంలో నా విలువ దిగజారిపోతుందని! అయామ్ రెడీ టు ఫేస్ ఎవ్రీథింగ్... నీకో గుణపాఠం నేర్పానన్న తృప్తి నాకా ధైర్యాన్నిస్తుంది. ఇక ఈ జన్మలో నీ ముఖం చూపించకు. బైద వే నా బర్త్‌డే గిఫ్ట్ ఎలా ఉందీ...?

సుజాత

చాలాసేపు మనసంతా మొద్దుబారిపోయింది. నెమ్మదిగా ఆలోచిస్తుండిపోయాను. తప్పొప్పులు బేరీజు వేసుకునే ధైర్యం చేయలేకపోయాను. 'మారిన' నన్ను సుజా అంగీకరిస్తుందా?

నన్ను క్షమిస్తుందా? పశ్చాత్తాపంలో రగిలిపోతున్న నన్ను సేదతీరుస్తుందా? 'ఫర్ గివ్ మీ' అని సుజాతో అనే ధైర్యం నాలో ఉందా? రేపు 'సుజా'తో మాట్లాడుకోడానికి నన్ను నేను మెంటల్‌గా ప్రిపేర్ చేస్కోసాగా... 'సుజా' ఇంక అంతా నా అదృష్టమ్మీద ఆధారపడుంది...

చివరగా ఓ మాట. ఈ మధ్య సురేష్‌లాంటి వారి గురించి వింటున్నప్పుడు 'ఉమ' లాంటి వారి గురించి తెలుస్తూన్నప్పుడూ... అనిపించిందీ ఈ పరిస్థితికి ఫుల్‌స్టాప్ లేదని. ఇలా ఆలోచిస్తున్నప్పుడే 'సుజాత' ఉంటే ఎలా ఉంటుందీ అనిపించింది. ఫలితమే ఈ చిన్న ప్రయత్నం. ఇది కేవలం కథలకే పరిమితం అని కొట్టిపారేయకుండా... కొద్దిగా ఆలోచించండి. ప్రపంచంలో అందరూ 'సురేష్'లే అని నేనను. సురేష్‌లా ప్రవర్తించే 'సుమతి'లు ఉన్నారు. అలాంటి వారందరినీ, ఈ కథ కొంచెమైనా ఆలోచింపజేస్తే సంతోషం.

○

జ్యోతిర్మయి చౌదరి